


Regd.No : AP-03-0000025


# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 659 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం





# కాల పరీక్షకు ఎవరూ అతీతులు కారు





2

**- పీఠాధిపతి - డాక్టర్ ఉమర్ ఆలీషా**

పిఠాపురం, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, ఫిబ్రవరి 11 : సామాన్యుని మొదలుకొని తత్వవేత్తల వరకూ కాలం అందరినీ పరీక్ష పెడుతుందని కాల పరీక్షకు ఎవరూ అతీతులుకారని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పీఠం 98వ వార్షిక జ్ఞాన మహాసభల ముగింపు సందర్భంగా బుధవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద జరిగిన సభలో ఆలీషా సభ్యులకు అనుగ్రహ భాషణ చేసారు. తాత్వికులు యోగులు అందరూ కాలగమనంతో ప్రయాణం చేసిన వారేనని అన్నారు. కాలానికి అతీతంగా ప్రయాణించే జీవి ఏదీ ఈ సృష్టిలో లేదని వెల్లడించారు. ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా కాలం పెట్టే పరీక్షలను తట్టుకునే శక్తి మానవుడికి లభిస్తుందని అన్నారు. అసూయ, ద్వేషం, పగ, దుష్టత్వ భావాలు, మానవ జీవన వ్యవస్థను అస్త వ్యస్తం చేయడం వలన మానవత్వం అంతరింప చేసే మృగాలుగా మానవులు మారిపోతున్నారని ఆధ్యాత్మిక, తాత్విక అమృతం పొందడం ద్వారా మానవత్వ పరిమళాలు సమాజంలో విస్తరింప చేయాలని ఆలీషా సూచించారు.

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

**- గవర్నర్ అబ్దుల్ నజీర్**

ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి



3

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**: కేంద్రంపై రాహుల్ గాంధీ ఫైర్**



3

### మావోయిస్టు పేరుతో

# బెదిరింపు లేఖ...

**స్పందించిన కందుల దుర్గేశ్**

-ఎవరో ఉద్దేశపూర్వకంగా రాసి ఉంటారని మంత్రి అనుమానం
-తన కుటుంబం ఆందోళన చెందుతోందన్న కందుల దుర్గేశ్
శాఖాపరంగా, వ్యక్తిగతంగా ఎక్కడా తప్పు చేయలేదన్న మంత్రి




మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. ఈ బెదిరింపు లేఖతో తన కుటుంబం ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. మావోయిస్టులు బెదిరింపు లేఖ రాసేంత ఏమీ లేదని అన్నారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఈ లేఖ రాసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తన పర్యాటక శాఖ చాలా చిన్నదని గుర్తు చేశారు .వ్యక్తిగతంగా, శాఖాపరంగానూ తాము ఎక్కడా తప్పు చేయలేదని మంత్రి పేర్కొన్నారు. అందుకే ఎవరో కావాలని లేఖలు రాసినట్లుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. తనకు వచ్చిన బెదిరింపు లేఖలపై విచారణ కొనసాగుతోందని అన్నారు. కాగా, కందుల దుర్గేశ్ సహా నలుగురు ఏపీ మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ వచ్చిన విషయం తెలిసిందే. అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, కొల్లు రవీంద్రలకు కూడా బెదిరింపు లేఖలు వచ్చాయి.

### అక్రిడిటేషన్ పాలసీపై ప్రభుత్వానికి

# హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 :

తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి మంగళవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అక్రిడిటేషన్ కమిటీ, నిబంధనలు, అర్హతలకు సంబంధించి ప్రభుత్వ జీవోను సవాలు చేస్తూ హైటెక్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డిజిటల్, కేబుల్ ఛానళ్లకు అక్రిడిటేషన్‌ల జారీకి నిర్ణయించిన అర్హతలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం అక్రిడిటేషన్‌ల జారీ ప్రక్రియ మొదలైందని, జీవో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా.. ఏ ప్రాతిపదికన మార్గదర్శకాలు జారీ చేసిందో తెలుసుకోకుండా స్టే ఇవ్వలేమని ధర్మాసనం పేర్కొంది. 3 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని సీఎస్, సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సమాచారశాఖ కమిషనర్, మీడియా అకాడమీ ఛైర్మన్‌లకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.



HIGH COURT FOR THE STATE OF TELANGANA

MAIN CASE No: W.P.No.3871 of 2026

PROCEEDING SHEET

| Sl. No. | Date | ORDER | OFFICE NOTE |
|---|---|---|---|
| 1. | 10.02.2026 | HCJ (AKrS,J) & GMM,J<br>Mr. Mohd. Masiuddin, learned counsel appears for the petitioner.<br>As prayed by Mr. G.Veeraswamy, learned Government Pleader for General Administration Department appearing for respondent Nos.1 to 3, three weeks' time is granted to file counter affidavit.<br>List the matter on 12.03.2026.<br>HCJ (AKrS,J)<br>GMM,J<br>KL | |

# శివయ్యా ఈ గుంటలు దాటి నీ సన్నిధి చేరేనా...!?

**- ప్రతి ఏడాది ఇదే దుస్థితి**

నందిగామ, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 11 :

నందిగామ నియోజకవర్గం కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిరాశ ఎదురవుతుంది. తొర్రగుడిపాడు గ్రామం నుంచి దాములూరు వెళ్లే రోడ్డు కిలోమీటర్ మేర రాళ్లు లేచిపోయి గుంటలు పడి అస్తవ్యస్తంగా ఉంది. శివరాత్రి తిరుణాల సందర్భంగా వేలాది వాహనాలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తాయి. ఖమ్మం, మదిర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణించాల్సి ఉంటుంది. ఆటోలు ద్విచక్ర వాహనాలలో వచ్చే భక్తులకు ఇక్కట్లు తప్పవు. మరో మూడు రోజుల్లో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా అధికారులు ఇక్కడ ఒక్క తట్ట మట్టి కూడా పోయలేదు. దాములూరు నుండి సోమవరం - గొల్లమూడి - పల్లగిరి వెళ్లే రోడ్లలో మాత్రం ప్యాచ్ వర్కు (అతుకులు) మాత్రం పూర్తి చేశారు





2

# కేంద్ర బడ్జెట్ 'వికసిత్ భారత్' దిశగా ముందడుగు

**- కాకినాడ పోర్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలి**
**- 'స్కిల్ డెవలప్మెంట్' కు బడ్జెట్ లో కేటాయింపులు పెంచడం అభినందనీయం**
**- లోక్ సభలో బడ్జెట్ పై జరిగిన చర్చలో ప్రసంగించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 :

2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇటీవల పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ దిశగా ముందడుగు అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అభివర్ణించారు. బుధవారం లోక్ సభలో కేంద్ర బడ్జెట్ పై జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర బడ్జెట్ కీలక మార్గదర్శకంగా నిలుస్తుందని, ఈ బడ్జెట్ దేశ భవిష్యత్తు అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వ్యూహాత్మక ప్రణాళికన్నారు. బడ్జెట్లో పోర్టులు, షిప్పింగ్ శాఖకు కేటాయింపులు 3,470 కోట్లు నుండి 5,164 కోట్లకు పెంచడం అభినందనీయమని, రూ.1000 కోట్లతో ఏర్పాటుచేసిన మారిటైం డెవలప్మెంట్ ఫండ్ ద్వారా తీర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, పోర్ట్ ల ఆధునికరణకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.




2

# కాల పరీక్షకు ఎవరూ అతీతులు కారు









పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీఠం చేపట్టిన "నా మొక్క – నా శ్వాస" కార్యక్రమంలో ప్రతి సభ్యుడూ పాల్గొని తమ వంతుగా ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ తో సమానమని అన్నారు. అనంతరం తత్వమార్గం ఆధ్యాత్మిక డైరీ, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ బ్రోచర్, సమాచారదర్శిని తెలుగు, హిందీ బ్రోచర్, నూతన సభ్యులకు సమాచారం బ్రోచర్ లను ముఖ్య అతిథుల సమక్షంలో పీఠాధిపతి సభలో ఆవిష్కరించారు. సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ మానవుడు గురువును ఆశ్రయించి భ్రాంతిశక్తులను తొలగించుకున్నప్పుడు తనలోని పరమాత్మను దర్శించు కోగలుగుతాడని తెలిపారు. సూఫీ తత్వ వేత్తలైన ఈ పీఠాధిపతులు జ్ఞాన మహా సభల ద్వారా బ్రహ్మ విద్య నేర్పుతూ విశ్వ మానవ శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నారని కొనియాడారు. పీఠాధిపతి ద్వారా తాత్విక జ్ఞానాన్ని పొందిన శిష్యులు ఆ జ్ఞానాన్ని మరింత మందికి పంచాలని సూచించారు. నా మొక్క నా శ్వాస పేరుతో పీఠం సభ్యులతో మొక్కలు నాటిస్తూ వాటిని సంరక్షిస్తూ అహర్నిశలు పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న పీఠాధిపతి సేవలను కొనియాడారు.

అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులు మరియు కాకినాడ ఉమా మనోవికాశ కేంద్రం విద్యార్థులకు స్కాలర్షిప్స్, పక్షుల ఆహారం కొరకు తయారు చేసిన ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేశారు. సభలో పాల్గొన్న అహ్మద్ అలీషా, పింగళి ఆనంద కుమార్, జి.రామ ప్రసాద్, షేక్.అమీర్ భాషా, యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గురువును ఆశ్రయించి గురుపథంలో పయినించి జ్ఞాన సాధన చేయువారికి ఆత్మతత్వం తెలియబడుతుందని తెలిపారు. తాత్విక జ్ఞానం పొందడం ద్వారా మనసు శు భ్రపడుతుందని పేర్కొన్నారు. మానవుడు భ్రాంతి శక్తుల నుండి బయటపడాలంటే పీఠాధిపతి అందిస్తున్న ధ్యాన, జ్ఞాన, మంత్ర శక్తులతో కూడిన త్రయీ సాధనను అవలంబించాలని పేర్కొన్నారు. పీఠం నిర్వహిస్తున్న తాత్విక బాలవికాస్ ద్వారా ఆధ్యాత్మిక తరగతుల్లో శిక్షణ పొందిన చిన్నారుల ప్రసంగాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సినీ దర్శకుడు వంశీ కృష్ణ, సినీ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ దంపతులు, పెద్దాపురం ఆర్ డి ఒ, కె.రమణి, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు ఎగ్గిన నాగబాబు, ఆర్టిఎ మెంబర్ చింతా ఉమామహేశ్వరి, జి.వి.ఎస్.కె. ఫార్మా అధినేత డాక్టర్ కిషోర్ కుమార్ దంపతులు, బౌద్ధ మత ప్రతినిధి రత్నం, కాకినాడ మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ అలియాస్ గున్ని, తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు. సభలో నిర్వహించిన సంగీత విభావరిలో సినీ నేపథ్య గాయని సి.హెచ్.లావణ్య, అంధ విద్యార్థినులు మరియు ఎ.ఉమ బృందం ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎ.వి.వి.సత్యనారాయణ, ఎన్టీవీ వర్మ, స్వర్ణలత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం

**- అందించిన లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాస్**

జగ్గంపేట, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 : పెద్దాపురం పట్టణానికి చెందిన లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్, మట్టే శ్రీనివాస్, యువ పారిశ్రామికవేత్త మట్టే ఆదేశ బాబు కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం ప్రకటించి బుధవారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దొండి రాకేష్, డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)కు రూ.10 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాకేష్, డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహారదీక్ష గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో ఆరు ఎకరాల ఎనిమిది సెంట్ల స్థలంలో 58 అడుగుల కాంస్య విగ్రహ నిర్మాణం జరుగుతున్నదని, స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం ముఖ్యమంత్రి చంద్రబాబు మార్చి 16 2026 నాటికి ఫేస్ 1 నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండ మార్చడమే కాకుండా ఆర్యవైశ్య కులదేవత వాసవి మాత ఆత్మార్పణచేసుకున్న రోజును అధికారికంగా ప్రకటించటం కూడా హర్షణీయమని, రాష్ట్రంలో ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి, నారా లోకేష్ లతోపాటు జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## తణుకులో ఘనంగా జరిగిన
# ఘంటసాల వర్ధంతి

తణుకు, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 : తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు అని రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి కొనియాడారు. ఎన్నో కష్టాలు పడి సంగీతం నేర్చుకుని, మధుర గాయకునిగా, సంగీత దర్శకునిగా, సినీ సంగీత ప్రపంచంలో మూడు దశాబ్దాలు పైగా గానం చేసి గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందారని సరళాదేవి వివరించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు యాభై రెండవ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక యన్టిఆర్ మున్సిపల్ పార్కు వద్ద గల ఆయన విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో వావిలాల సరళాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇక్కడ ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహాన్ని గతంలో వావిలాల రమేష్ సరళా దేవి దంపతులు ఏర్పాటు చేశారు. తొలుత వావిలాల సరళాదేవి, ప్రముఖ గాయకులు ఆకుమర్తి రాజు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పుష్పమాలలు అలంకరించగా, గాయకులు, ఆయన అభిమానులు పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గాయకులు ఆకుమర్తి రాజు, కోట రామ ప్రసాద్, ఎస్.దొర బాబు, ఈ.సత్యనారాయణ, అర్జి భాస్కరరావు, యం.శ్రీనివాస్, యం.విజయ కుమార్ ప్రభృతులు ఘంటసాల పాటలు పాడి ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బెజవాడ సూరి, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, రంగస్థల కళాకారులు కళాంజలి రమణ, సిద్ధా రామకృష్ణ, కె.శ్యామల, కాజులూరి దుర్గా భవాని, ఘంటసాల అభిమానులు విద్యార్థినీ విద్యార్థినులు పాల్గొన్నారు.



# గత వైభవం నుంచి నవశకం వైపు, భారతీయ ముస్లింల ప్రస్థానం

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 : భారతీయ ఆత్మలో అంతర్భాగం – ముస్లింలు. పౌరసత్వం అనేది మెజారిటీ ప్రజలు మైనారిటీలకు ఇచ్చే బహుమతి కాదు; అది ఈ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరి జన్మహక్కు. భారతీయ ముస్లింలకు ఈ దేశంతో ఉన్న బంధం కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు, అది రక్త సంబంధం వంటిది, భావోద్వేగాలతో ముడిపడినది. వారిని కేవలం ఓటు బ్యాంకుగానో, లేదా చరిత్రలో బాధితులుగానో చూడటం సరికాదు. వెయ్యి సంవత్సరాలకు పైగా ఈ నేల చరిత్రను, సంస్కృతిని తీర్చిదిద్దడంలో వారు కీలక పాత్ర పోషించారు. భారతీయ ముస్లింలు ఈ దేశంలో వాటాదారులు (ఘ్ఖనివష్ట్రశ్రీ్రనవతీం). గణతంత్ర భారతంలో సమాన పౌరులుగా ఎదగడం అనేది వారికి యాదృచ్ఛికంగా జరిగిన విషయం కాదు, అది వారు స్పృహతో తీసుకున్న నిర్ణయం. 1947లో దేశ విభజన జరిగినప్పుడు, లక్షలాది మంది ముస్లింలు లౌకిక భారతదేశమే తమ గమ్యమని, ఈ మట్టితోనే తమ భవిష్యత్తు ముడిపడి ఉందని నమ్మి ఇక్కడే ఉండిపోయారు. చరిత్ర పుటల్లో చెరగని సంతకం...స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చెప్పినట్లు, ఢిల్లీలోని కట్టడాలు, గంగా జలాలు వారి పూర్వీకుల శ్రమకు, త్యాగానికి సాక్ష్యాలు. హిందువులు, ముస్లింలు కలిసి 'కౌమ్–ఎ–వాహిద్' (ఒకే జాతి)గా ఎలా జీవించారో చరిత్ర చెబుతుంది. బ్రిటిష్ వారు రాకముందే, ఇండో–ఇస్లామిక్ సంస్కృతి ఈ దేశ జీవన విధానంలో, కళల్లో, పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. షేర్ షా సూరి ప్రవేశపెట్టిన భూసంస్కరణల నుండి మొఘలుల న్యాయ విధానాల వరకు నేటికీ మన పరిపాలనా వ్యవస్థలో వాటి ఛాయలు కనిపిస్తాయి. టిప్పు సుల్తాన్ రాకెట్ పరిజ్ఞానం అప్పట్లోనే బ్రిటిష్ వారిని ఆశ్చర్యపరిచింది. ఇవన్నీ ఈ దేశ పురోగతిలో ముస్లింల మేధోసంపత్తికి తార్కాణాలు. స్వాతంత్ర్య పోరాటంలోనూ వారి త్యాగాలు అనన్య సామాన్యం. 1857 సిపాయిల తిరుగుబాటుకు నాయకత్వం వహించిన బహదూర్ షా జాఫర్ మొదలుకొని, స్వేచ్ఛా భారతావని కోసం నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడిన అష్ఫాకుల్లా ఖాన్ వరకు ఎందరో వీరులు ఈ దేశం కోసం ప్రాణాలర్పించారు. వీరంతా తాము ప్రత్యేక వర్గంగా కాకుండా, భారతీయ సమాజంలో అంతర్భాగంగానే పోరాడారు. నవభారత నిర్మాతలు...స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ వారసత్వం కొనసాగింది. డాక్టర్ జాకీర్ హుస్సేన్, మౌలానా ఆజాద్ వంటి మహనీయులు ఐఐటీలు (××ం), జామియా మిలియా వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించారు. క్షిపణి శాస్త్రంలో డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం కృషి భారతదేశాన్ని ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టింది. నేడు, ఫార్మా రంగం నుండి డిజిటల్ స్టార్టప్‌ల వరకు ఎంతో మంది ముస్లిం యువతీ యువకులు నవభారత నిర్మాణంలో తమదైన ముద్ర వేస్తున్నారు. సవాళ్లను అధిగమిస్తూ...నేటి సమాజంలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, భారతీయ ముస్లింలు నిరాశలో కూరుకుపోవడం లేదు. విద్యా, ఉద్యోగ రంగాల్లో ఒక నిశ్శబ్ద విప్లవం జరుగుతోంది. కేరళ నుండి ఉత్తర ప్రదేశ్ వరకు, యువ ముస్లిం మహిళలు సంప్రదాయ విద్యతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్ వంటి ఆధునిక రంగాల్లో రాణిస్తున్నారు. తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే, వృత్తిపరంగా అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. ప్రభుత్వం తమను ఉద్ధరిస్తుందని వేచి చూడకుండా, స్వశక్తితో విద్యా, ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసుకుంటున్నారు. సమాజంలోని అణగారిన వర్గాలు (పస్మాండ వంటివి) తమ హక్కుల కోసం గొంతు విప్పడం కూడా ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతం. ఇది వారు చైతన్యవంతులవుతున్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన పెంచుకుంటున్నారని తెలియజేస్తుంది. ముగింపుగా...భారతదేశ భవిష్యత్తు ఏ ఒక్క వర్గానిదో కాదు, ఇది అందరి ఉమ్మడి బాధ్యత. భారతీయ ముస్లింలు ఈ దేశ ప్రజాస్వామ్యానికి బయటి వ్యక్తులు కాదు, వారు ఈ దేశ శిల్పులలో భాగం. పరస్పర అనుమానాలను పక్కనపెట్టి, దేశ సామాజిక–ఆర్థిక ప్రగతిలో అందరూ కలిసికట్టుగా అడుగులేస్తేనే భారతదేశం పరిపూర్ణమవుతుంది. ముస్లింలు భారతదేశపు బహుళత్వానికి (ప్రాశ్రీబత్ఘిశ్రీఱంఎ) ఆత్మ వంటివారు. వారు లేకుండా భారతదేశ చరిత్ర అసంపూర్ణమే కాదు, అసాధ్యం కూడా అని గ్రహించాలి.



# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, 'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.

విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు.

, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

# రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు.

ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025–26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# 22న మంగళగిరిలో జరిగే చేనేత గర్జనలో పెద్ద సంఖ్యలో నేత కార్మికులు పాల్గొని విజయవంతం చేయండి

బాపట్ల జిల్లా రేపల్లె ప్రతినిధి 11 0 2 26చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న మంగళగిరిలోని నేతన్న సర్కిల్ వద్ద నిర్వహించ తలపెట్టిన చలో మంగళగిరి చేనేత గర్జన ను విజయవంతం చేయాలని ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరిలో 22వ తేదీ జరుగుతున్న చేనేత గర్జన గోడపత్రికలను బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణలు మాట్లాడుతూ చేనేత కార్మికులు, సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్, వస్త్ర విక్రయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేనేత గర్జనలో బాగంగా 22వ తేది ఉదయం 10 గంటలకు మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం గాలిగోపురం నుండి నూతన సర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల సమయంలో చేనేతలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సహకార సంఘాలకు గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించడంతోపాటు సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను ఆప్కో ద్వార కొనుగోలు చేయాలని, నేతన్నలందరికీ నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అమలు చేయాలని, నేతన్న భరోసా పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడితో పాటు చేనేత ఉపవృత్తుల వారికి రూ. 25 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై జరుగుతున్న ఈ గర్జనలో చేనేతను




పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ, సత్యనారాయణలు కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు నాగమల్లేశ్వరరావు, సంగాబత్తుల గోపాలరావు, కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# పేద వర్గాలకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయం మంత్రి సోదరుడు శివప్రసాద్

రేపల్లె ప్రతినిధి 11 0 2 26రేపల్లె తీర ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు పేద వర్గాలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని టిడిపి నాయకులు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం నాడు రేపల్లె ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రామానంద ట్రస్ట్ వారిచే వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ఫుడ్ కిడ్స్ వితరణ

చీరాల వాడరేవు లు లో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామానంద సరస్వతి స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో రామానంద ట్రస్ట్ చీరల వాడరేవు వారి ఆర్థిక సహకారంతో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రేపల్లె ప్రాంతంలో ఎన్ టి ఈ పి ప్రోగ్రాంలో రిజిస్టర్ అయిన 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఈ రోజున రేపల్లె ప్రభుత్వ వైద్యశాల కమిటీ హాల్లో ఫుడ్ కిట్లు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ చేతుల మీద ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్




ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలియజేశారు.

రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వసంతశీ వీర రాఘవయ్య నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.

ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎన్ బి రాజేంద్రప్రసాద్ ,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ముమ్మల నేని రమేష్, ఆలపాటి వేణుగోపాలరావు టిడిపి జనసేన నాయకులు,పంతాను మురళి గారు , మత్తి భాస్కరరావు, గుర్రం మురహరి , మేక రామకృష్ణ హాస్పిటల్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి గణేష్ డాక్టర్ చైతన్య, వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ సిబ్బంది ఎన్టీవీ పి అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సోమలా నాయక్, డి పి సి ప్రపుల్ల లత పి పి ఎం కార్తీక్ , ఎస్ టి ఎస్ జి వెంకటేశ్వరావు

హెచ్ ఎస్ జి చక్రధర్ టిబిహెచ్వి శ్రీధర్ గాలిబ్ అన్నపూర్ణ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు సయ్యద్ కరిముల్లా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .మొత్తం 50 మంది రోగగ్రస్తులకు ఫుడ్ కిడ్స్ ఇవ్వటం జరిగింది .ప్రతి నెల రామానంద ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలిపారు




# చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

మంగళగిరి, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 11 : బుధవారం ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ & జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా చిల్లపల్లి యూత్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి యూత్ సభ్యులు త్రినాధ్, రాజు, తిరుమలశెట్టి గోపి, మేకల సాయి, మోహన్, వజీర్ భాష, గోపి, రాష్ట్ర పద్మశాలి బోర్డ్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, జనసేన పార్టీ మంగళగిరి మండల అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేరిశెట్టి కిషోర్ తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిల్లపల్లి శ్రీనివాసరావు సేవా భావంతో ప్రజలకు అంకితభావంతో పనిచేస్తున్నారని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు

# భాజపా ఆధ్వర్యంలో దీన్ దయాల్ 108వ వర్ధంతి

నందిగామ, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 11 : సిద్ధాంతకర్త ఏకాత్మా మానవతావాదం అంత్యోదయను ప్రవచించిన భారతీయ జనసంఘ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ వర్ధంతి సందర్భంగా నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఆయనకు ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య, జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు, బండారు కేదార్నాథ్ శర్మ, పులిపాటి లక్ష్మణరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తులసి కృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, దివి రామాచారి, రజియా బేగం, డాక్టర్ సత్యనారాయణ, కేతేపల్లి ప్రసాదు, రామ్మోహన్ రావు, అన్నవరపు రమణ, ఇరుకుల్ల రాజు, గాంధీ, నరసింహారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వజన కళా మండలి రాష్ట్ర అధ్యక్షుడిగా యడ్ల కుటుంబరావు నియామకం

తాళ్ళరేవు, సింహగర్జన ప్రతినిధి (ఎలిపే నాగేశ్వరరావు) ఫిబ్రవరి 11 : 49 సంవత్సరాలుగా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని భగవాన్ బుద్ధుని బోధనలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న విశ్వజన కళామండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా తాళ్ళరేవు మండలం పత్తిగొంది గ్రామానికి చెందిన న్యాయవాది యడ్ల కుటుంబరావును నియమించి విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షుడు మాస్టర్ జి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాస్టర్ జి మాట్లాడుతూ యడ్ల కుటుంబరావు అంబేద్కర్ భావజాలాన్ని వాడ వాడల తీసుకువెళుతూ, బౌద్ధ వివాహాలు జరిపిస్తూ బుద్ధుని బోధనలను అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న తరుణంలో విశ్వజన కళామండలి అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, విశ్వజన కళామండలని ఆంధ్రప్రదేశ్లో మరింత విస్తృతం చేస్తారని, ప్రజలను చైతన్య పరుస్తారని కుటుంబరావు పై విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా ఎంపికైన కుటుంబరావుకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సుశీల, మిర్యాల అశోక్, హబ్సిబా, గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం అధ్యక్షుడు ఎలిపే నాగేశ్వరరావు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ఎలిపే ఆశారేఖ, ఎండియుడబ్ల్యూ అధ్యక్షుడు కన్నీడి వెంకటరమణ, తణుకు రాంబాబు, నల్లి ఈశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కేంద్ర బడ్జెట్ 'వికసిత్ భారత్' దిశగా ముందడుగు

అలాగే యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు బడ్జెట్లో స్కిల్ డెవలప్మెంట్ శాఖ కు 62 శాతం కేటాయింపులు పెంచడం హర్షణీయమన్నారు. వీధి వ్యాపారులకు రుణాలు అందించే 'పీఎం స్వానిధి' పథకానికి బడ్జెట్లో కేటాయింపులు 373 కోట్ల నుండి 900 కోట్లకు పెంచడం ద్వారా మరింతమంది చిరు వ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా కాకినాడ జిల్లాలో సుమారు 33,000 మందికిపైగా వీధి వ్యాపారులకు రుణాలు మంజూరయ్యాయి అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందన్నారు. ఏపీలో ాావీ+ూ–××× ద్వారా రికార్డు స్థాయిలో 3,200 కి. మీ పైగా రహదారులు, 77 వంతెనల నిర్మాణానికి అనుమతి లభించిందని, ఏపీలో రహదారుల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్రాన్ని అభ్యర్థించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో కాకినాడ గేట్ వే పోర్టు నిర్మాణం 33 శాతం పూర్తవ్వగా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కాకినాడ పోర్టు పూర్తయితే మరో 16వీమీూూ సామర్థ్యం పెరుగుతుందన్నారు, అలాగే షిప్ బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీం, మారి టైం డెవలప్మెంట్ ఫండ్ వంటి కేంద్ర పథకాల ద్వారా కాకినాడలో పోర్ట్ మరియు షిప్ బిల్డింగ్ యూనిట్ కు ఏర్పాటుకు సహకరించాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాన్యుడి ఆశలను ప్రతిబించేలా, అభివృద్ధి చివరి వ్యక్తికి చేరేలా వ్యూహాత్మక ప్రణాళికతో రూపొందించిన కేంద్ర బడ్జెట్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఆర్యవైశ్యులుఅంతా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెంటే.... తటవర్తి

కావలి,
ఆర్యవైశ్య సామాజిక వర్గంపై నమ్మకంతో, పార్టీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ పదవులు కేటాయించిన కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి కి ఆర్యవైశ్య తెలుగుదేశం పార్టీ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక బృందావనం కల్యాణ మండపంలో తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల నుండి నేటి వరకు పార్టీ విజయానికి కృషి చేసిన ఆర్యవైశ్య నాయకులను గుర్తించి, వారికి తగిన గౌరవం మరియు పదవులను కట్టబెట్టడం గొప్పతనం అన్నారు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కావలి నియోజకవర్గ అభివృద్ధికి మేమంతా అహర్నిశలు



శ్రమిస్తాం అని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కి మేమంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు ,కొండ బిట్రగుంట ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి,ఎఎంసి డైరెక్టర్ ఈడిముక్కల పవన్, అమర వేదగిరి గుప్తా ,తిరివిధి ప్రసాద్,ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం సమిష్టి పోరాటం అవసరం

## - ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ బీసీ సంఘాల సంయుక్త సమావేశంలో బీద మస్తాన్ రావు యాదవ్ పిలుపు

కావలి, ;11ఫిబ్రవరి2026:
ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం మరియు తెలంగాణ బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీసీల హక్కులు, సంక్షేమం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలనే లక్ష్యంతో ఒక కీలక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, వివక్షలపై పోరాడాల్సిన ఆవశ్యకతను ఆయన గట్టిగా తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక డిమాండ్లపై చర్చించి, వాటిని సాధించే దిశగా సమిష్టి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ముఖ్యంగా పార్లమెంటులో బీసీ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని, రాష్ట్ర మరియు కేంద్ర చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు తప్పనిసరిగా సబ్ కోటా కల్పించాలన్న అంశంపై చర్చించడం జరిగింది.
బీసీల నిజమైన జనాభా తెలుసుకోవాలంటే కులగణనలో బీసీ కులగణనను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అంతేకాకుండా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ, దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం ఇంకా అందని ద్రాక్షగా మారిందని అన్నారు. బీసీల హక్కుల సాధన



కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని బీసీ సంఘాలు, నాయకులు, ప్రజలు ఒక్కటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. పార్లమెంట్ వేదికగా ఈ అంశాలను నిరంతరం లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి తాను పూర్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుంచి పలువురు బీసీ సంఘాల నేతలు, ప్రతినిధులు, కార్యకర్తలు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

## -ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం..

కావలి, , ఫిబ్రవరి-11;
బుధవారంరోజు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నిర్వహించబడుతున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి స్పందిస్తూ.. బడ్జెట్ సమావేశాలు సజావుగా



సాగి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కీలక నిర్ణయాలు తీసుకునే వేదికగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మరింత మేలు



చేసేలా చర్చలు జరగాలని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# పండిట్ దీన్ దయాళ్ అడుగుజాడలు అనుసరణీయం::

*-.బిజెపి కావలి పట్టణ శాఖ.*

కావలి,
భారతీయ జనతా పార్టీ కావలి ఒకటవ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏకాత్మా మానవతావాద సిద్ధాంత రూపకర్త పండి దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని ఈరోజు 'సమర్పణ దివస్' గా ఘనంగా నిర్వహించామని తెలిపారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' లక్ష్యం కోసం దీన్ దయాళ్ గారు చేసిన కృషిని వక్తలు కొనియాడారు.
ఆయన అందించిన ఏకాత్మ మానవతావాదం నేటికీ రాజకీయాలకు, సామాజిక అభివృద్ధికి దిక్సూచిగా ఉందని పేర్కొన్నారు.
స్వార్థం లేని రాజకీయాలకు, నిరాడంబరతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.
భారతదేశం తన సొంత కాళ్లపై నిలబడాలని మన సంస్కృతి మరియు సాంప్రదాయాలను గౌరవిస్తూనే ఆధునికత వైపు సాగాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. పేదరిక నిర్మూలనకు మరియు సామాజిక సమరసతకు మన వంతు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జివిస్టి మండల సభ్యులు అమర వెంకట సుబ్బారావు, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నగంటి సీనయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా కోశాధికారి సివిసి సత్యం ,కావలి రూరల్ మండల అధ్యక్షులు జరుగుమల్లి జయ కుమార్, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు దేసు ఆంజనేయులు, కార్యదర్శి మట్టా మల్లికార్జున, శ్రీనిక్ కుమార్ జైన్, బీజేవైఎం జిల్లా నేత పల్లపోతుల సాయికృష్ణ, నెల్లూరు సాయి సుభాష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మేదరమెట్ల మణిదీప్ , దేవేండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






# అంక భూపాలపురం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం

వలేటివారిపాలెం మండలం లోని అంకభూపాలపురం రైతుసేవ కేంద్రం లోని పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. అయన రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సాగు యాజమాన్య పద్ధతులలో మెళుకువలు తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు. డ్రోన్ సేవలను ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన డ్రోన్ ఉబెరిజషన్ మొబైల్ ద్వారా బుక్ చేసుకొని వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. స్థానిక రైతు వరి పంటను పరిశీలించి ఎరువుల యాజమాన్య పద్దతులపై తగు సూచనలు వివరించారు. యూరియా వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయము నాకు మారాలని చెప్పారు కార్యక్రమం లో ,వ్యవసాయ సిబ్బంది బాలకృష్ణ , హరికృష్ణ రెడ్డి , సంతోష్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లో ఉచిత అన్నదానం

కందుకూరు,
బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ బెజవాడ నరేంద్ర కుమారుడు బెజవాడ వెంకట సాయి ధీమంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మధ్యాహ్నం స్థానిక కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో పేదలకి ఉచితంగా ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో అన్నా క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండల రావు,బెజవాడ నరేంద్ర బాబు,జి.బాల భాస్కరరావు ఇంటూరి మహేంద్ర, చిరుమామిళ్ల రాజ శబరినాథ్, ఉప్పుటూరి సుబ్బయ్య, కొత్తపల్లి సురేష్, తదితరులు పాల్గొని అన్న సేవ కార్యక్రమం నిర్వహించారు.



# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ సి సి పునరుద్ధరణకై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కందుకూరు,
టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు ఎన్ సి సి యూనిట్ పునరుద్ధరించాలని కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం. రవి కుమార్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక సహకారంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కళాశాలలో మియావాకి ఫారెస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ విన్నపం చేయడం జరిగింది. వెంటనే స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా, ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ని కలిసి టీఆర్ఆర్ కళాశాలలో ఎన్సిసి యూనిట్ ను పునరుద్ధరించాలని కోరడం జరిగింది. రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. కళాశాలకు ఎన్సిసి యూనిట్ తప్పకుండా మంజూరు చేస్తామని ఎంపీకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా కళాశాల యొక్క సమస్యను పరిష్కరించడానికి వెంటనే చొరవ చూపించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఆ విషయాన్ని ఎంపీగా దృష్టికి బలంగా తీసుకువెళ్లిన గౌరవ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలలో ఎన్సిసి యూనిట్ ప్రారంభమై కందుకూరు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు



# మన్నేటి కోట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన సి ఐ. ఎస్కె అన్వర్ భాషా, ఎస్ ఐ. జి. సుబ్బారావు

ఉలవపాడు, , ఫిబ్రవరి :-11
మండలంలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సి ఐ అన్వర్ భాషా సందర్శించడం జరిగింది. రాబోవు మహాశివరాత్రి పండుగ ను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందికరంగా ఉండకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఆలయంలో ఉన్న అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే భక్తులకు ట్రాఫిక్ వల్ల ఇబ్బంది పడకుండా చూసుకోవాలని డిపార్ట్మెంట్ వారికి హెచ్చరించారు. గుడికి ఇరువైపులా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్య తీసుకోబడును. ఈ కార్యక్రమంలో సి ఐ ఎస్ కే. అన్వర్ భాష, స్థానిక ఎస్సై జి. సుబ్బారావు, సిబ్బంది, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com